


# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట


## జర్నలిస్టుల అరెస్ట్ అన్యాయం

◆ మహబూబ్‌నగర్‌లో జర్నలిస్టుల నిరసన



నిరసన తెలియజేస్తున్న జర్నలిస్టులు

**మహబూబ్‌నగర్, జనవరి 14 ప్రభాతవార్త:** ఎన్టీవీ జర్నలిస్టులను అరెస్ట్ చేయడం అన్యాయం అంటూ మహబూబ్‌నగర్‌లో జర్నలిస్టులో నిరసన వ్యక్తం చేశారు. మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు టియుడబ్ల్యూజె యూనియన్ నాయకులు కలిసి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మీడియా స్వేచ్ఛను అణిచి వేయడం సరికాదన్నారు. అరెస్టులతో జర్నలిస్టుల గొంతులు నొక్కుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు నరేంద్ర చారి, బసవరాజ్, జెమిని శేఖర్, పేట వెంకటయ్య, అహ్మద్ పాషా, కాటం నాగరాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మధు, రవీందర్‌గౌడ్, సంతోష్, మోహన్, జీవి గౌడ్, జాఫర్, కె.శ్రీనివాస్, యాదయ్య, మోహన్, శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే అసలైన సంక్రాంతి

- గత సీఎం కేసీఆర్ పాలమూరుకు చేసిందేమిలేదు
- బీఆర్ఎస్ పాలనలో విసిగి గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టారు
- భూత్పూర్ బహిరంగసభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- భూత్పూర్ మున్సిపాలిటీలో రూ.18 కోట్ల పథకాలకు శంకుస్థాపనలు చేసిన మంత్రులు



మంత్రులు, ఎమ్మెల్యేలను గజమాలతో సత్కరిస్తున్న స్థానిక కాంగ్రెస్ నేతలు



**భూత్పూర్,జనవరి14, ప్రభాతవార్త:** గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో విసిగిన ప్రజలు గత అసెంబ్లీ,పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టంకట్టారని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ పాలమూరు జిల్లాకు చేసిందేమి లేదని విమర్శించారు.రాష్ట్ర ప్రజలు అసలైన సంక్రాంతిని కాంగ్రెస్ పాలనలో జరుపుతున్నారన్నారు.బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరో మంత్రి వాకిటి శ్రీహరి ,స్థానిక ఎమ్మెల్యే జీఎంఆర్‌లతో కలిసి దేవరకద్ర నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీ(భూత్పూర్, కొత్తకోట,దేవరకద్ర )లలో రు.60కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.భూత్పూర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేసేందుకు వచ్చిన రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,వాకిటిశ్రీహరి,ఎమ్మెల్యే జీఎంఆర్‌లను స్థానిక నేతలు గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీలోని పదివార్డులలో రు.18కోట్లతో మంజూరైన వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు చేశారు.అనంతరం భూత్పూర్ జాతీయ రహదారి- 44 కూడలిలో ఏర్పాటైన బహిరంగసభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కూలీల జిల్లాగా పేరొందిన పాలమూరును సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. జిల్లాలో చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు వెచ్చించకుండా,పనులు పూర్తిచేయకుండా 90శాతం పనులు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ పాలకులు పట్టించుకోవడం లేదని, సీఎం రేవంత్‌రెడ్డి తన సొంత జిల్లా ప్రాజెక్టును పక్కన పెట్టారని బీఆర్ఎస్ మాజీ సీఎం కేసీఆర్‌తో సహా మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లు తమ సీఎం రేవంత్‌రెడ్డి అవాక్కులు చవాక్కులు పేలుతున్నారని విమర్శించారు. గడిచిన పదేళ్ల తమకు ఒరగబెట్టిందేమిదేమిలేదని రాష్ట్రప్రజలు బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించి కాంగ్రెస్‌కు పట్టంకట్టారని పేర్కొన్నారు.మాజీ సీఎం కేసీఆర్ తాను దత్తత తీసుకున్నానని చెప్పి,ఎంపీగా ప్రాతినిత్యం వహిస్తూ పాలమూరును ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. పాలమూరు జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలలో బీఆర్ఎస్ డిపాజిట్ దక్కకుండా పాలమూరు జిల్లా ప్రజలు

-మిగతా3లో..



భూత్పూర్‌లో పాదయాత్ర చేస్తు ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రులు

### రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో గణనీయమైన అభివృద్ధి: మంత్రి వాకిటి శ్రీహరి



రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పశుసం వర్ధక శాఖ, మత్స్యశాఖ వాకిటి శ్రీహరి అన్నారు.గతపదేళ్లలో జరగని అభివృద్ధి గడిచిని రెండేళ్లలో జరిగిందని పేర్కొన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధికి పాటుపడు తోందన్నారు.దేవరకద్ర నియోజక వర్గానికి ప్రాతినిత్యం వహించి ప్రజాభిమానాన్ని చూరగొన్న ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి నియోజకవర్గ వర్గ ప్రజల సంక్షేమం కోసంరాష్ట్ర ప్రభుత్వంనుంచి నిధులు తెస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. గ్రామాల్లో అసలైన సంక్రాంతి నేడు మనం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చూస్తున్నామన్నారు.

### అభివృద్ధికి పెద్దపీట : దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్



కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీటను వేస్తున్నదని సమావేశానికి అధ్యక్షత వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి (జీఎంఆర్) స్పష్టం చేశారు.గత పాలకులు జిల్లా అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. గత ఎన్నికల్లో పనిచేయని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి గత ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారన్నారు.మంత్రుల సమక్షంలో బీఆర్ఎస్,బీజేపీలకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కెంద్యాల పద్మలతో పాటు మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,జైదు శ్రీనివాసులు, సర్పంచులు మలిశెట్టి వెంకటేష్(కొత్తమొల్గర), మాసగౌడ్ (కప్పెట), పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కివిజయ్‌గౌడ్, హరియా నాయక్,బోరింగ్ నర్సిహులు,కెంద్యాల మశ్చేందర్, గడ్డం ఎల్లప్ప,కోరె పవన్,లాలూ నాయక్,అబుబాకర్ సిద్ధిఖీ,పల్లెరాంరెడ్డి,సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే మా లక్ష్యం

◆ దేవరకద్ర అభివృద్ధే మా సంకల్పం : మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

◆ దేవరకద్ర మున్సిపాలిటీలో రూ. 25 కోట్ల నిధులతో శంకుస్థాపనలు



దేవరకద్ర మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు, ఎమ్మెల్యే

**దేవరకద్ర,జనవరి 14 ప్రభాతవార్త:** ప్రతి రూపాయిని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే వినియోగిస్తూ, దేవరకద్ర నియోజకవర్గాన్ని సమగ్రంగా, సుస్థిరంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా మంజూరైన 25 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు బుధవారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దేవరకద్ర మున్సిపాలిటీలో రూ. 10 కోట్ల నిధులతో ఆర్ఓబి క్రింద సిసి రోడ్లు, పార్కింగ్ సుందరీకరణ ఫుట్ పాత్, ల్యాండ్ స్కేపింగ్, మెయిన్ రోడ్ అభివృద్ధి నిర్మాణ పనులు, రూ. 10 కోట్ల నిధులతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు, అదేవిధంగా రూ. 5 కోట్ల నిధులతో మున్సిపాలిటీలో వివిధ ప్రదేశాలలో వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపను చేశారు. ముందుగా దేవరకద్ర పట్టణానికి విచ్చేసిన మంత్రివర్యులకు, ఎమ్మెల్యేకి శాల్వ, పూల బొకేతో ఘన స్వాగతం పలికిన దేవరకద్ర మున్సిపాలిటీ , దేవరకద్ర కాంగ్రెస్ నాయకులు,యువకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నిరక్ష్యానికి గురైన ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రివర్యులు కోమిటి రెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి అన్నారు. తదనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి 8 లక్షల కోట్ల అప్పు మిగిల్చిందన్నారు. ఆర్థిక ఇబ్బందుల మధ్య కూడా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోకాంగ్రెస్ ప్రభుత్వం అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ ప్రజాసంక్షేమ పథకాలను నిరంతరంగా అమలు చేస్తుందన్నారు. త్వరలోనే అర్హులైన వారికి నూతన వృద్యాప, వితంతు పింఛన్లు,మంజూరు చేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు.

-మిగతా3లో..

## వైభవోపేతంగా భోగి వేడుకలు



భోగి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ తెలుగు ప్రజలు ఎంతో ఉత్సాహంగా 3 రోజులపాటు జరుపుకోవడం ఆనవాయితి. భోగి పండుగ సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో వాసవి క్లబ్‌లో భోగి పండుగ సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో భోగి పండుగను వైభవోపేతంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ సెక్రటరీ జూలూరు రమేష్ బాబు హాజరయ్యారు. భోగి పండుగ విశిష్టతను తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా భోగి పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. మూడు రోజులపాటు పండుగ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ చిదిరే శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ కల్మిచర్ల గోపాల్, జాయింట్ సెక్రెటరీ గుగ్గిల శంకర్, ప్రచార కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గంధ ప్రసాద్, వాసవి క్లబ్ లా అధ్యక్షులు బాదం హరీష్, బాదం సాయి లక్ష్మి, కార్యదర్శులు గోవిందు సంతోష్, గోవిందమోనిక, బాదం రాఘవేందర్, జూలూరు సత్యం,శివ జగదీశ్వర్, దాచేపల్లి మనోహర్, గుబ్బ కిషన్, కల్వ ఆంజనేయులు, గోవింద శ్రీనివాస్, నరసింహులు గుప్త, సంబు తరుణ్, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర ఒంగోలు జాతి పశుబల ప్రదర్శన పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న అంతరాష్ట్ర ఒంగోలు జాతి పశుబల ప్రదర్శన పోటీలను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంగోలు జాతి పశువులు తెలుగు రైతుల గర్వకారణమని,దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఈ జాతి పరిరక్షణకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయన్నారు. రైతులు పశుపోషణను వృత్తిగా అభివృద్ధి చేసుకుంటే ఆర్థికంగా మరింత బలోపేతమవుతారని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిభింబించేలా ఈ పశుబల ప్రదర్శన పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులోనూ రైతులు, పశుపోషకులకు ప్రభుత్వంతరపున అన్ని విధాలాసహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పోటీలను ప్రారంభోత్సవ కార్యక్రమానికి హజరైన ఎమ్మెల్యే గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు గ్రామ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి కర్ణాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,రైతులు, పశుపోషకులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఊర్కొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలి

- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలి
- కల్వకుర్తిని కొత్త జిల్లాగా ప్రకటించాలి
- ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్



రాస్తారోకో నిర్వహిస్తున్న అఖిలపక్షం నాయకులు



అరెస్ట్ అయిన అఖిల పక్షం నాయకులు

**ఊర్కొండ, జనవరి 14 ప్రభాతవార్త:** ఊర్కొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ నుంచి తొలగించి మహబూబ్‌నగర్‌రెవెన్యూ డివిజన్‌లో కలుపాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఊర్కొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలని ఓబీసీజిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఊర్కొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలని గత ఐదు రోజులుగా శాంతి యుతంగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో బుధవారం ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష జేఏసీ నాయకులతో కలిసి రాస్తారోకో చేపట్టారు. కోదాడ -జడ్చర్ల జాతీయ రహదారిపై నిరసనకారులు డప్పులు వాయిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బెఠాయించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న సీఐ నాగార్జున, స్థానిక ఎస్సై కృష్ణదేవ పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకుని నిరసనకారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా ఈ క్రమంలోనే పోలీసులకు,నిరసనకారుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. దీంతో పోలీసులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ మరియు ఇతర జేఏసీ నాయకులను అదుపులోకి తీసుకొని ఊర్కొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాభిప్రాయం సేకరించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసి కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి సహకరించాలన్నారు. అరెస్టులు, లాఠీలతో ఉద్యమాలను ఆపలేరని, ఊర్కొండ ప్రజల ఆకాంక్ష కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లో ఉండటమేనన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసీ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

### వేద పండితుల మంత్రోచ్చారణలతో

# గోదాదేవి కల్యాణ మహోత్సవం

**బిజినపల్లి, జనవరి14 ప్రభాతవార్త:** వట్టెం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గోదాదేవి కల్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా సాగింది. ఏటా ధనుర్మాసంలో 30 రోజులపాటు సాగే ఆండాళ్ అమ్మవారి తిరుప్పావై పాశురాల పఠనం అనంతరం గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస వ్రతం ముగుస్తుంది. కన్నుల పండువగా నిర్వహించిన గోదాదేవికల్యాణ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు కూతురు అమృతతో కలిసి పాల్గొన్నారు. పుష్పాలతో అలంకరించిన వేదికపై దేవస్థాన ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు,నవీన్‌స్వామి, నరసింహ చార్యులు, తివారిలు వేదమంత్రో చరణాల మధ్య శాస్త్రోక్తంగా గోదాదేవి కల్యాణంలో విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యా వచనం, మధుపర్కం, మంగళాష్టకాలు, కన్యాదానం, జిలకర బెల్లం,మహ సంకల్ప పఠనం, మాంగల్య ధారణ,తలంబ్రాలు నీరాజన మంత్రపుష్పాలను శాసోక్తంగా జరిపారు. కళ్యాణం అధ్యంతం గోవింద నామస్మరణతో మార్మోగింది.పవిత్ర హృదయంతో శ్రీరంగ నాథుడిని నిత్య పూలమాలతో పూజించి, స్వామివారికే తన జీవితాన్నిఅర్పించిన మహా భక్తురాలు అయిన గోదాదేవి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా చేపట్టారు.గోదాదేవి పెళ్లి కూతురిగా శ్రీరంగనాథుని అంతరాలయంలో ప్రవేశించి అందరూ చూస్తుండగానే ఆ రంగనాథునిలో ఐక్యమైపోయింది. ఇదంతా మకర సంక్రాంతికి ముందు రోజైన భోగినాడు జరిగింది కాబట్టి ఆనాటి నుంచి ప్రతి సంవత్సరం భోగి పండుగ రోజు దేశంలోని అన్ని వైష్ణవాలయాల్లో శ్రీ గోదా రంగనాయక కళ్యాణం అంగరంగ వైభవంగా జరపడం ఆనవాయితీగా వస్తోంది అని వేద బ్రాహ్మణులు వివరించారు. బిజినపల్లి ఆనందగిరి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి, పాలెం వెంకన్న ఆలయాల్లో శ్రీగోదాదేవి, రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. గోదా కల్యాణంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. గోదా కల్యాణం సందర్భంగా ఆలయాల్లో ఆధ్యాత్మికత నెలకొంది.సర్పంచ్ పిట్టల జ్యోతి నరేందర్, ఆర్ఆర్ కాలనీ సర్పంచ్ గోపాల్ నాయక్ ,భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి దిలీపాచారి, రాష్ట్ర సభ్యుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీరాములు, ఆలయ వ్యవస్థాపక సభ్యుడు ప్రతాప్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి ,టౌన్ ప్లానింగ్ అధికారి దేవేందర్ రెడ్డి,జక్ పాల్ రెడ్డి, చంద్రారెడ్డి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న వేద బ్రాహ్మణులు



గోదాదేవి కల్యాణంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**నర్వ, జనవరి 14 ప్రభాతవార్త:** పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేశారు.ఈ ఘటన నర్వ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ పబ్బతి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం నర్వ మండలం పెద్ద కడుమూరులోని మెతుకు రాజు ఇంట్లో తనిఖీలు నిర్వహించగా కొందరు వ్యక్తులు పేకాడుతున్నట్లు సమాచారం అందింది. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ పేకాడుతున్న ఆరుగురు వ్యక్తులు మెతుకు రాజు,బోయ ఆంజనేయులు,మాల సత్యం,ఖాసీం,లక్కల మోహన్ గౌడ్, లంబాడి వెంకటయ్యలు పట్టుబడ్డారు.వారి నుంచి రూ.8,330/ నగదు ,పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను అదుపు లోకి తీసుకొని,మధ్యవర్తుల సమక్షంలో పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,పేకాట వంటి జూద కార్యకలాపాలు చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్లు పట్టివేత




అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్ పట్టుకున్న పోలీసులు

**దామరగిద్ద, జనవరి 14 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం కానుకుర్తి శివారులోని గుట్ట దగ్గర నుండి కొందరు వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగా దామరగిద్ద పోలీసు వారు అక్కడికి వెళ్లి అక్రమంగా మొరం తరలిస్తున్నటువంటి టిప్పర్లు వాటి నెంబర్లు టిజి 38 టి 0695, టిజి38టి 2277 పై రెండు టిప్పర్లు ఖాళీగా ఉన్నవి. మరియు మొరంతో నిండి ఉన్నటువంటి టిప్పర్ నంబర్ కెఎ 52 బి 2899 లను వాటికి సంబంధించిన వ్యక్తులైనటువంటి శివకుమార్ గౌడ్, రమేష్ వీరిద్దరూ నారాయణపేట మండలం జాజాపూర్ కు సంబంధించినటువంటి వ్యక్తులు డ్యాముల్లా కిరణ్ కుమార్, షేర్నపల్లి గ్రామం నారాయణపేట మండలాలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు దామరగిద్ద ఎస్సై పి.రాజు తెలిపారు.

## క్రీడల ద్వారా స్నేహభావం పెంపొందించుకోవాలి

### సీఐ శివకుమార్



బహుమతులను ప్రదానం చేస్తున్న సిఐ శివకుమార్, తులసిరాజు యాదవ్

ఆత్మకూర్ జనవరి 14, ప్రభాతవార్త : ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు భావోద్వేగాలను వీడనాడి క్రీడల ద్వారా స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు తులసి రాజీ యాదవ్ తదితరులు విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం రోజు ఆత్మకూరు మండలంలోని దేవరపల్లి గ్రామంలో క్రికెట్ పోటీలను వారు ప్రారంభించి క్రీడాకారులను ద్వేషించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించి జాతీయస్థాయికి క్రీడాకారులు ఎదిగే విధంగా ప్రభుత్వం చేపడుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువతీ యువకులు క్రీడల్లో ప్రతిభ చాటుకోవాలని వారు సూచించారు. అంతకుముందుగా మండలంలోని గుంటుపల్లి గ్రామంలో సైతం ఆత్మకూరు ఎస్సై జయన్న గుంటుపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మన్న ఉపసర్పంచ్ ఎల్లన్న తదితరులు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు, క్రీడాకారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం ప్రొసీండిగ్స్ అందజేత



**మల్దకల్ జనవరి 14,ప్రభాతవార్త:** మల్దకల్ మండలంలో విద్యుత్ అధికారులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పంపిన గృహ జ్యోతి పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వినియోగదారులకు సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ రాజేష్, లైన్మెన్ మురళి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ఆరు పథకాల్లో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని వెంటనే అమలు చేసి చూపించారని వారు తెలిపారు.రాష్ట్రంలో మొత్తం 52,82,498 మంది గృహ జ్యోతి పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని, వారి తరఫున ప్రభుత్వం 3,593 కోట్ల రూపాయలు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తున్నదని వారు తెలిపారు.విద్యుత్ బిల్లుల డబ్బులను పిల్లల చదువులకు వినియోగించాలని వారు ప్రజలను కోరుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినవెంటనే ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ ,రామ్ ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**దామరగిద్ద, జనవరి14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతుల సమస్యలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, పర్యావరణ సమస్యలు, ప్రజల జీవన సమస్యలు ఎన్నో పెండింగ్‌లో ఉన్న ఈ సమయంలో, వాటిని పక్కన పెట్టి పూర్తిగా అప్రస్తుతం అయిన ఒక అంశంపై సిట్ ఏర్పాటు చేయడం దురదృష్టకరం. ఇది ఉన్నత అధికారుల విలువైన సమయాన్ని వృథా చేయడమే కాకుండా, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుండి మళ్లించేందుకు ప్రభుత్వం కావాలనే నడిపిస్తున్న చర్యగా భావిస్తున్నాము. ఈ పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగ విలువలకు తీవ్రంగా విరుద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు, ప్రజల గొంతుకగా నిలబడే బాధ్యత మీడియాకు ఉంది. అటువంటి మీడియాపై, ముఖ్యంగాజర్నలిస్టులను అరెస్టులు చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమే. ఇది ప్రజాస్వామ్య దేశంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదు. మీడియాను భయభ్రాంతులకు గురి చేసి, ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిసున్నా అని సామాజిక కార్యకర్త తెలంగాణ ఉద్యమకారుడు బాపనపల్లి సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఈ అరెస్టులను ఉపసంహరించుకోవాలని, జర్నలిస్టులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల అసలు సమస్యలపై దృష్టి సారించి, పాలనను బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి స్పష్టం చేస్తున్నాము.పత్రికా స్వేచ్ఛను కాపాడాలి – ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని వారు కోరారు.

## వైభవంగా గోదాదేవి కల్యాణం



గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

**చిన్న చింతకుంట, జనవరి 14 ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీకురుమూర్తి స్వామి దేవస్థానంలో బుధవారం గోదాదేవి కళ్యాణాన్ని వేదపండితులు అత్యంత వైభవంగా జరిపించారు. ధనుర్మాసం లో స్వామివారికి నియమనిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు. భోగి పండుగ రోజున శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాసునికి గోదాదేవితో కళ్యాణం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ కన్నుల పండుగగా జరిపించారు.గోదాదేవి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించిన భక్తులకు సకల శుభాలు కలుగుతాయని పురాణాలు గోచరిస్తున్నాయి. శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి భక్తులు పునీతులయ్యారు. ఈ కళ్యాణ మహోత్సవంలో దేవస్థానం ఈవో మదనేశ్వర్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, మాజీ పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## భోగభాగ్యాల భోగి



**చిన్న చింతకుంట, జనవరి 14 ప్రభాతవార్త:** భోగభాగ్యాల భోగిపండుగను మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. భోగి పండుగ రోజున ప్రజలు నల్ల నువ్వులతో చేసిన సజ్జ రొట్టెలను తయారుచేసి తమ ఇష్టదైవాలకు నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకుంటారు. సంక్రాంతి పండుగ అంటేనే రంగవల్లులు, గాలి పటాలతో ఆనందంగా గడుపుతారు. తమ ఇళ్ళ ముందు రంగులతో రంగవల్లులు వేసి ఆవుపేడతో తయారుచేసిన గొబ్బెమ్మల నుంచి పూజలు నిర్వహిస్తారు. చిన్నారులు, యువత గాలిపటాలను ఎగురవేస్తారు. భోగిమంటల్లో పాత వస్తువులను వేసిశ్రీమన్నారాయణను భోగభాగ్యాలు,సుఖసంతోషాలతోజీవించేలా ఆశీర్వదించాలని వేడుకుంటారు. మండలంలో భోగి పండుగను మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

## కోడుగల్‌లో క్రికెట్ సందడి

**జడ్చర్ల, జనవరి 14 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గంలో సంక్రాంతి పండగ సందడి నెలకొంది. గ్రామాల్లో ఆటలపోటీలు,సంక్రాంతి ముగ్గులు ఊరంతా చుట్టాలతో పల్లెలన్నీ కళకళలాడుతున్నాయి. జడ్చర్ల నియోజకవర్గం కోడ్గల్ గ్రామంలో సర్పంచ్ గోదల సాయిరెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అందరు ఆరోగ్యంతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

# ఘనంగా ఉగ్ర నరసింహ ఉత్సవాలు

**వీపనగండ్ల జనవరి 14,ప్రభాతవార్త;** ఉగ్ర నరసింహ స్వామి త్రహింనక మహోత్సవాలు సంగినేనిపల్లి గ్రామంలోని గుట్టలలో వెలిసిన ఆ స్వామి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మండలంలోని సంగినేనిపల్లి గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో అడవిలోని గుట్టలలో ఉగ్ర నరసింహ స్వామి ఆలయం గత 17వ శతాబ్దంలో ఒక పొలం దగ్గర రైతు నిర్మాణం చేశాడు అని ఆ గ్రామ పూర్వీకులు తెలిపిన కథ సారాంశం. అయితే పెద్ద సాయన్న చిన్న సాయన్న అనే ఇద్దరు అన్నదమ్ములు వాల్మీకులు వీరు తమ పొలం దగ్గర ఉగ్ర నరసింహ స్వామి చెంచులక్ష్మి గల విగ్రహాలను ఒకే గుడి లో బండ లోయలలో ప్రతిష్టించగా ఆ పక్కనే ఆదిలక్ష్మి స్వేద తీరి బండ కింద విగ్రహం ప్రతిష్టించడం జరిగిందని ప్రస్తుతం పూజారులుగా ఉన్న వాల్మీకి దాసరి రాంబాబు తెలిపారు. అదేవిధంగా వల్లభాపురం గ్రామానికి చెందిన దాత పక్కనే శివాలయాన్ని కూడా నిర్మాణం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేగాక వారి కుటుంబానికి చెందిన వ్యక్తులే ఐదుతరాల కిందట వాళ్ల పూర్వీకులు ఈ నరసింహ స్వామిని ప్రతిష్టించినట్లు తెలిపారు. వారి యొక్క సొంత భూమిలోనే గుట్టలు ఉండడము ఆ గుట్టలపై ఉన్న బండల కిందట స్వామి ప్రతిష్టించడం జరిగిందని వారు తెలిపారు. అయితే అప్పటినుండి కాలక్రమేనాపూజలు నిర్వహించడం జరుగుతుంది. అయితే ఈ దేవాలయాన్ని ఇంకా గతంలో ఉండే విధంగా కాకుండా వల్లభాపురం సంగినేనిపల్లి గ్రామస్తులు దాతల సహకారంతో ఈ దేవాలయాన్ని ఆధునికరించి ఇక్కడ పెళ్లిళ్ల బ్రహ్మోత్సవాలు జరిగే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అయితే చుట్టుముట్టు గ్రామాలకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దీనికి ప్రతి సంవత్సరముసంక్రాంతి పండుగ సందర్భంగా బ్రహ్మోత్సవాలు ఆ గ్రామ నరసింహస్వామి సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈసారి ఈ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దీనికి పూజారులుగా దాసరి సత్యనారాయణ సునీత దాసరి కృష్ణవేణి వాల్మీకులు ఉన్నారు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా కోరారు. నీవు ఉత్సవాలు బుధవారం నుండి ప్రారంభం కాగా మొదటి రోజు హోమ గుండం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ హోమంలో ఆ గ్రామ సర్పంచ్ పల్ల జయంతి వేణు మాధవరెడ్డి పాల్గొన్నారు. ఇక్కడ కొంతమంది దాతలు గంగులు మోహన్‌రెడ్డి గంగులులక్ష్మి, మూడవ శివయ్య అన్నదాన కార్యక్రమం వచ్చేటటువంటి భక్తులకు ఏర్పాటు చేశారు.



గుట్టలలో వెలిసిన ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం

# సిఎం సభను విజయవంతం చేయాలి

● ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ● ఏర్పాట్లను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు

**మహబూబ్‌నగర్, జనవరి 14 ప్రభాతవార్త:** ఈనెల 17న మహబూబ్‌నగర్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న భారీబహిరంగ సభను విజయవంతం చేయాలని ముడ చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్ కోరారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎంవిఎస్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న బహిరంగ సభకు,అలాగే మల్లెబోయినిపల్లిసమీపంలో హెలీప్యాడ్ ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పర్యవేక్షించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.



సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# కనువిందు చేసిన అరుదైన పుట్టగొడుగు

### రాష్ట్రంలో తొలిసారి తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో గుర్తింపు

**జడ్చర్ల, జనవరి 14 ప్రభాతవార్త:** జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలజడ్చర్లలో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన పుట్టగొడుగు దర్శనమిచ్చింది. గార్డెన్‌లోని నెట్ హౌస్‌లో బాదం కాయలు మొల కెత్తడం కోసం ఏర్పాటు చేసిన గోనె సంచుల మీద ఈ పుట్టగొడుగు దర్శనమిచ్చింది. దీనిని కాప్రినోప్సిస్ నివియాగా తాత్కాలికంగా గుర్తించినట్టు గార్డెన్ సమన్వయకర్త డా.బి సదాశివయ్యతెలిపారు. దీన్ని గుర్తించడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్షశాస్త్రం రిటైర్డ్ ప్రొ॥ డా. మనోహరాచారి సహకరించినట్టు సదాశివయ్య తెలిపారు.ఇది తేమతో కూడిన కుళ్ళిన పదార్థాల పైన పెరుగుతూ 1లేదా 2రోజుల్లోనే తన జీవితచక్రం ముగుస్తుందని పేర్కొన్నారు. దీని ఫలనాంగాలు మంచు రంగులో ఉండి మంచుతో కప్పబడి ఉండటం వల్ల దీనిని స్నోయి ఇంకాంప్ అని సాధారణంగా పిలుస్తారు. దీని ఫలనాంగాలు సుమారుగా 3 సెంటీమీటర్ వరకు పెరిగి ఒక్కరోజులోనే గొడుగువలె మారి నల్లని ద్రవంగా రూపాంతరం చెందుతాయి. భారతదేశం లో ఇప్పటివరకు దీన్ని పంజాబ్, అస్సాం రాష్ట్రాల్లో మాత్రమే గుర్తించారు. తెలంగాణ రాష్ట్రంలో గుర్తించడం ఇదే మొదటిసారని డా. సదాశివయ్య వివరించారు.



అరుదైన పుట్టగొడుగులు

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ వేడుకలు

**దామరగిద్ద, జనవరి 14 ప్రభాతవార్త :** సంక్రాంతి భారతీయుల ముఖ్యమైన పండుగలలో ఒకటి. ఇది రైతుల పండుగగా, ప్రకృతితో మానవుడి అనుబంధాన్ని గుర్తుచేసే మహత్తర పండుగగా భావించబడుతుంది. పంటలుఇంటికి చేరిన ఆనందంలో కుటుంబాలు, గ్రామాలు ఒక్కటై సంబరాలు జరుపుకునే సందర్భమే సంక్రాంతి.అటువంటి పవిత్రమైన పండుగను పురస్కరించుకుని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ విలువలు సామాజిక ఐక్యతను యువతకు పరిచయం చేయడం. సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను వివరిస్తూ ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ మరాఠీ వెంకట్రాములు మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ ఎల్లప్పుడూ దేశం ముందు, సమాజం ముందు" అనే భావనతో పని చేస్తూ వస్తోంది. ఈ సంక్రాంతి కార్యక్రమం ద్వారా కూడా దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను ప్రజలలో నాటాలని సంఘ్ ప్రయత్నించింది. యువతలో మంచి ఆలోచనలు, సాంస్కృతిక గౌరవం పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు సత్యనారాయణ రెడ్డి, నాగేందర్, చందు జమాన్, సత్యనారాయణ,రాఘవేందర్ గౌడ్, మానిక్, భూపాల్ రెడ్డి, హరీష్, సతీష్, విజయ్,రవి,నర్సింహారాజు,యువకులు పాల్గొన్నారు.



సంక్రాంతి పండగ వేడుకలలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

# వృషభరాజుల బండి బిర్రుల లాగుడు పోటీలు

**ధన్వాడ,జనవరి 14 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని పాతపల్లి, గ్రామంలో భోగి పండుగ సందర్భంగా పాతపల్లి గ్రామ రైతులు, యువ కులు కలిసి వృషభరాజుల బండి బిర్రుల లాగుడు పోటీలను అట్టహాసంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో సాగిన ఈ పోటీల్లో రైతులు దున్నే దుక్కిలో బండిపై మూడు క్వింటాల బరువు వేసి, బండి చక్రాలకు బిర్రు వేయడం ద్వారా తిరగకుండా చేసి, 325 ఫీట్ల దూరం ఎద్దులతో ఊరుకునే విధంగా నియమాలు అమలు చేశారు.ఎవరి ఎద్దులు తక్కువ టైంలో లాగితే వారికి బహుమతులుఅందజేయడం జరిగింది. విజేతలు ఇలా.. కొత్తపల్లి గ్రామంఉట్కూరు మండలానికి చెందిన ఇద్దరు రైతుల కాడెద్దులు1వ బహుమతి – 5,000, రైతు వంకాయల రవి కాడెద్దులు 2: నిమిషాల 7 సెకండ్లు 325 పిట్లు లాగేశాయి. 2వ బహుమతి 3000 రాగిశెట్టి రాజు కాడెద్దులు కేవలం 2 నిమిషాలు 8 సెకన్లలో 325 ఫీట్ల బండిని లాగి అందరినీ ఆశ్చర్యపరిచాయి. 3వ బహుమతి – 2000 కుక్కలు జైపాల్ రెడ్డి పాత పల్లి గ్రామం ధన్వాడ మండలం 2 రెండు నిమిషాల 22 సెకండ్లు లాగి మూడవ స్థానంలో నిలిచాయి. పోటీ నిర్వహణలో కీలక పాత్రఈ కార్యక్రమాన్ని పాతపల్లి గ్రామంలోని రైతులు, యువకులు స్వయంగా ముందుకొచ్చి నిర్వహించారు. పోటీకి యాంకరింగ్ నిర్వ హించిన వారు – గుడ్ల బాలరాజ్ ముఖ్య స్పాన్సర్లు కురుమూర్తి, సందుల కొండయ్య, బాల్ రాజ్‌ముఖ్యంగా కుక్కలు జైపాల్ ర్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా చేశారు. గ్రామాల వాసుల హర్షం ఈ ప్రత్యేక బండి బిర్రుల లాగుడు పోటీని పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చి తిలకించారు. ఎద్దులు బరువు బండి లాగుతున్న సందర్భాల్లో ప్రేక్షకులు కేరింతలతో అభినందించడంతో కార్యక్రమం మరింత రసవత్తరంగా మారింది.



బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

# గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**వెల్దండ, జనవరి14 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మహిళల పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రంగులతో సంస్కృతి సంప్రదాయాలు విరజిల్లేల ముగ్గులను వేశారు. కార్యక్రమానికి మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు పాల్గొని విజేతలకు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ తో కలిసి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండయ్య, పాలాది రంగనాథం, కిష్టాలు, వాణి, పురుషోత్తం చారి, ముదిగొండ రమేష్, రాజు, రషీద్, పుల్లయ్య, వెంకటయ్య, శేఖర్, ఆనంద్, భరత్ గౌడ్, బాబాతో పాటు తదితరులున్నారు.



విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న దృశ్యం

## మున్సిపల్ బరిలో యువత

**అధికార టికెట్టుకు ఆశావాహుల పోటీ**

**యువతకు పెద్దపీట..**

**22వ డివిజన్ నుండి శ్రావణ్ కుమార్?**



శ్రావణ్ కుమార్

**మహబూబ్ నగర్,జనవరి 14 ప్రభాత వార్త :** పాలమూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల బరిలో పోటీ చేసేందుకు అధికార పార్టీ నుండి ఆశావాహుల సంఖ్య భారీగా పెరుగుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ నేడో రేపో వెలువడుతుందని వస్తున్న ఊహాగానాల నేపథ్యంలో 22వ డివిజన్ నుండి అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పలువురు పోటీ పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు రిజర్వేషన్ల ప్రక్రియ వెలువడిన వెంటనే అభ్యర్థుల ఎంపికను ప్రకటించేందుకు గెలుపు గుర్రాలపై దృష్టి సారించారు.22వ డివిజన్ నుండి పోటీ చేసేందుకు పలు వురు దరఖాస్తులు చేసుకున్న ఈ డివిజన్ నుండి యువతకు టికెట్ కేటాయించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్నట్లు తెలు స్తుంది.పద్మావతి కాలనీకి చెందిన ఆర్ శ్రావణ్ కుమార్ టిక్కెట్టు దక్కించుకునేందుకు ఇప్పటికే ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజులను వ్యక్తిగతంగా కలిసి అభ్యర్థిం చినట్లు తెలుస్తుంది.రిజర్వేషన్లలో బీసీలకు కేటాయిస్తే తప్పని సరిగాఅవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చినట్లు తెలుస్తుంది. యువత ఫాలోయింగ్‌తో పాటు రాజకీయ నేపథ్యం కలిగిన వజ్రలింగం కుమారుడు కావడం శ్రావణ్‌కు కలిసి వచ్చే అంశం. గతంలో వివిధ కౌన్సిలర్‌లగెలుపులో అతని కుటుంబం క్రియా శీలక పాత్ర పోషించడంతో నేడు వచ్చే అవకాశాన్ని వదులు కోవద్దని భావిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురుసీనియర్ నాయకులుకూడా యువత శ్రావణ్‌కు టికెట్ కేటాయిస్తే ఆయన గెలుపు సునాయాసమని వారి దృష్టికి తీసుకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

## క్రీడలలో యువకులు రాణించాలి

### చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్



మాట్లాడుతున్న ఇంద్రకంటి వెంకటేష్

**వీపనగండ్ల జనవరి 14, ప్రభాతవార్త:** యువకులు క్రీడలలో రాణించాలని మంచి నైపుణ్యత కనబరచాలని సంగినేనిపల్లి మాజీ ఎంపీటీసీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్ యువకులను కోరారు.సంగినేనిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలుశారీర దారుఢ్యానికి దోహద పడతాయని ఆయన అన్నారు. కల్వరాళ్ల పుల్గర్ జర్ల గ్రామాల తోపాటు గోపాల్దిన్నె గ్రామంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. గోపాల్దిన్నె గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత క్రీడలను ప్రారంభించగా పుల్గర్ చర్ల గ్రామంలో సర్పంచ్ బత్తుల బాలరాజు ప్రారంభించారు.వీరితోపాటు కలవరల్ల గ్రామంలో నాగర్ కర్నూల్ పర్యాటక శాఖ అధికార ప్రతినిధి అయిన నరసింహ పాల్గొనిమాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు దొడ్లబాల్‌రెడ్డి. బాబురెడ్డి .సంగినేని పల్లి మాజీ సర్పంచ్ ఆర్ మోలాలి పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ప్రత్యేక పూజలు



అదనపు కలెక్టర్ దంపతులను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

**వెల్దండ, జనవరి 14 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని గుండాలలో దక్షిణ కాశీగా విరజిల్లుతున్న గుండాల అంబరామలింగేశ్వర స్వామి దేవాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ శ్రీదేవి దంపతులు ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన అదనపు కలెక్టర్ దంపతులను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ఆదనపు కలెక్టర్ దంపతులను శాలువాలతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, అర్చకులు కృష్ణయ్య శర్మ, శివప్రసాద్ శర్మ, నరహరి శర్మ, సురేష్ శర్మతో దేవాలయ సిబ్బంది కిషన్ తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు, చీరలు అందజేస్తున్న సర్పంచ్ ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి

**వెల్దండ, జనవరి 14 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని బండోనిపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ సర్పంచ్ ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులను వేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడంతో పాటు పాల్గొన్న ప్రతి మహిళలకు చీరలను బహుకరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కొండల్ రెడ్డి, పర్వతాలు, కిషన్, సురేందర్‌రెడ్డి, వీరారెడ్డి, అల్లాజి, రాములమ్మ, శారదతో పాటు తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులకు టీషర్టులు అందజేత

**వెల్దండ, జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న బొల్లంపల్లి ప్రీమియర్ లీగు క్రికెట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు బండోనిపల్లి గ్రామ సర్పంచ్ ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి తన సొంత డబ్బులు వెచ్చించి 110 మంది క్రీడాకారులకుటీషర్ట్స్ నుబహుకరించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలకు తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తి ఉండాలని, క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టరాజు, కొండల్‌రెడ్డి, అల్లాజి,రాజునాయక్, జగదీశ్వర్‌తో పాటు క్రీడాకారులు ఉన్నారు.



## వట్టెం వెంకన్న ఆలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పూజలు



వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎన్.రామచంద్రరావు

**బిజినేపల్లి,జనవరి 14 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధ వారం గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ప్రధాన ఆలయంలో ప్రత్యేకపూజలు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వ హించి ఆలయ కమిటీ తరపున సన్మానిం చారు. పూజల్లో రామచంద్రరావు కూతురు అమృత, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి, జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు ప్రధాన కార్యదర్శి నాగేందర్, మండల అధ్యక్షులు శ్రీరాములు, ఆలయ వ్యవస్థాపక సభ్యుడు ప్రతాప్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, నరేందంరెడ్డి , సర్పంచ్ పిట్టల జ్యోతి శంకర్, నారాయణ చారి, ప్రతాపరెడ్డి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## లావణ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్

**అలంపూర్ జనవరి 14, ప్రభాతవార్త:** ప్రేమ పేరుతో మోసపోయి ..ఆత్మహత్య చేసుకున్న డాక్టర్ లావణ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అని సామాజిక విప్లవ కారుడు డాక్టర్.ప్రేమ్ కుమార్ అన్నారు.లావణ్య మృతికి కారణం అయిన ప్రదీప్ తేజ ను ఉరి తియ్యాలని, ఇకపై ఇలాంటి ఘోర సంఘటలు జరగ కుండా ఉండాలి అంటే. కటిన శిక్షలు అమలు చెయ్యాలని, అన్నారు. లావణ్య కుటుంబాన్ని జల్లాపూర్ గ్రామంలోవెళ్ళి పరామర్శించినఅనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం వెంటనే స్పందించాలని.. లావణ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని... బిడ్డను కోల్పోయిన కుటుంబం తక్షణమే ఆదుకోవాలని..వారి కుటున్బ లో ఒకరికి గవర్నమెంట్ జాబ్ ఇవ్వాలని. ప్రణయ్ తేజ మెడికల్ రికగ్నిజెషన్ రద్దు చెయ్యాలని.. సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### పాటపాడి.. వరి నాట్లేసి...

## ఇందిరమ్మ చీరతో సంబురం



ఇందిరమ్మ చీరలు ధరించి ఒకే డ్రెస్ కోడ్‌లో మహిళలు

**నర్వ, జనవరి 14 ప్రభాతవార్త :** భోగి పండగ సందర్భంగా మహిళలు సరదాగా పాట పాడుతూ వరి నాట్లు వేశారు. సంక్రాంతి కానుకగా తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన ఇందిరమ్మ చీరలను మహిళా కూలీలు ధరించి అందరూ ఒకే డ్రెస్ కోడ్‌లో కనిపించారు. నారాయణ పేట జిల్లా నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామంలో రైతుపొలంలో వరినాటులో భాగంగా వరి నాట్లు వేసు కుంటూ మహిళామణులుసంబరాలు జరుపుకున్నారు.ఇందిరమ్మరాజ్యం అంటేనే మహిళల రాజ్య మనిఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వానికి,రేవంతన్నపాలనకుకృతజ్ఞతలు అన్నారు.

## భోగి సంబరాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంపతులు

**మక్తల్ టౌన్ , జనవరి 14 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా జరిగే భోగి సంబరాల్లో మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ వారి సతీమణి మాజీ కౌన్సిలర్ పి.ధనలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. బుధవారం పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో తన నివాసంలో గంగిడి ఎద్దుల ప్రదర్శన చేయించి వాటికి వస్త్రదానం చేశారు. పండగ అందరి ఇండ్లలో సంతోషాన్ని ఆనందాన్ని కలిగించాలని ఈ ప్రాంత ప్రజలు ఎల్లప్పుడూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు . ప్రజలందరికీ వారు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**అలంపూర్ జనవరి 14, ప్రభాతవార్త:** శ్రీ జోగులాంబ,బాల బ్రహ్మేశ్వర స్వామి, దేవస్థానం నందు 2026 సంవత్సరం 19.01.2026 నుండి 23.01.2026 వరకు నిర్వహించనున్న శ్రీ జోగు లాంబ అమ్మవారివార్షిక బ్రహ్మోత్సవములకు మరియు 14.02.2026 నుండి 18.02.2026 వరకు నిర్వహించనున్న శ్రీబాల బ్రహ్మేశ్వరస్వామి వారి మహాశివరాత్రి మహోత్సవములకు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవిని, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామ య్యర్‌ని, ధార్మిక సలహాదారు శ్రీగోవింద హరిని, ఆలయ ఈ.ఓ. దీప్తి ఆహ్వానించడం జరిగింది.

## ప్రజల సంక్షేమమే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తాహసిల్దార్ దీపికా రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలీ, అంజన్ కుమార్ రెడ్డి, కొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ గోవర్ధన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, రాంపండు, వర్మ, బలుసుపల్లి శంకర్, ఉమ్మిగారి వెంకటేష్, ముచ్చింతల సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, పుట్టపల్లి సర్పంచ్ చెన్నకేశవులు, రాజోలి నాగరాజ్, ఇస్రంపల్లి సర్పంచ్ కృష్ణయ్య యాదవ్, గుడిబండ అమరేశ్వర్ రెడ్డి, కురుమూర్తి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, జీనుగురాల సాయిలు, గూర కొండ సర్పంచ్ ఉషనప్ప, వివిధ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు మండలాల రహదారి కోసం మంత్రికి వినతి



మంత్రికి ఎమ్మెల్యేతో కలిసి వినతి పత్రం అందజేస్తున్న రాఘవేందర్ రెడ్డి

**దేవరకద్ర, జనవరి14 ప్రభాతవార్త:** కౌకుంట్ల,అడ్డాకుల మండలాల మధ్యలో ఉన్న వాగు నిర్మాణానికి ఆర్‌అండ్‌బి శాఖ మంత్రివర్యులు కోమిటి రెడ్డి వెంకట్ రెడ్డి కి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తో కలిసి వినతిపత్రం అందజేశారు కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి. ఈ సందర్భంగా కౌకుంట్ల నుండి అడ్డాకులకు ప్రతిరోజు వాహనదారులు, గ్రామం నుంచి రైతులు వ్యవసాయ పనులకై నిత్యం,వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని మంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా రెండు మండలాల మధ్యలో ఉన్నవాగు నిర్మాణం త్వరగా మరమ్మతులు చేపట్టాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యను త్వరగా పరిష్కరిస్తానన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, వర్మ, విక్రం, నరసింహారెడ్డి, అంజిల్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

### రాయపల్లి సర్పంచ్ కిష్టారం గాయత్రి మల్లేష్ గౌడ్



**రాజాపూర్, జనవరి 14 ప్రభాతవార్త:** నేటి యువత చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని రాజాపూర్ మండలం రాయపల్లి గ్రామ సర్పంచ్ కిష్టారం గాయత్రి మల్లేష్ గౌడ్ అన్నారు. బుధవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన రాయపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. సర్పంచ్ కిష్టారం గాయత్రి మల్లేష్ గౌడ్ తో పాటు ఉపసర్పంచ్ పాలెం ప్రవీణ్‌గౌడ్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ పిఎసిఎస్‌లో గోల్‌మాల్ గోవింద!

**అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు అందని పరిహారం**

**కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని రైతుల ఆవేదన**

**గత రెండు రోజులుగా ముమ్మరంగా**

**కొనసాగుతున్న పోలీసుల దర్యాప్తు**



అలంపూర్ పిఎసిఎస్ కార్యాలయం

**అలంపూర్ జనవరి 14, ప్రభాతవార్త:** అలంపూర్ పిఎసిఎస్ లోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో డిసెంబర్ 21న మూడు లారీ లకు మొక్కజొన్న బస్తాలు (సుమారు 655 బస్తాలు, 30 టన్నులు, విలువ 78 లక్షలు) లోడ్ చేశారు. ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ నుంచి వచ్చిన రెండు లారీలతో పాటు ఒక గుర్తించలేని లారీని కూడా అధికారులు లోడ్ చేసి పంపారు. డ్రైవర్ పేరు, లారీ నంబర్, మొబైల్ నంబర్ ఏవీ నమోదు చేయకపోవడంతో పిఎసి ఎస్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారుల నిర్లక్ష్యం బయట పడింది.రెండు లారీలు వీకేర్ గోదాంకు చేరుకున్నా, మూడో లారీ ఉడాయించింది.రెండు లారీలలో వెళ్లి వికేర్ గోదాంకు తరలి వెళ్లిన ధాన్యముకు సంబంధించిన బిల్లులు ఆ ఆ రైతులకు వారి వారి అకౌంట్లో జమఆర్యాయి. కానీ మూడో లారీకి ఎత్తిన మొక్కజొన్న రైతులకు బిల్లులు రాకపోవడంతో రైతులు అధికారుల చుట్టూ తిరిగిన మీఅకౌంట్లో డబ్బులు త్వరలోనే పడతాయని అధికారులు రైతులకు సబ్బు చెప్పుకుంటూ వస్తూ ఉండేవారు. సంబంధిత పిఎసిఎస్ అధికారులు మూడో లారీ గురించి వీ కేర్ గోదాంలో విచారించగా అట్టి లారీ గోదాంకు రాలేదని సంబంధిత ఆలంపూర్ పిఎస్ఎస్ అధికారులకు తెలిసిన అట్టి విషయాన్ని గోప్యంగా ఉంచడంతో అధికారులలో అలజడి మొదలైంది. దానం అమ్మిన రైతులురోజురోజుకు అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో చేసేది ఏమీ లేక పిఎసిఎస్ అధికారులు ఫిర్యాదు చేశారు. కానీ ఈ సంఘటన జరిగిపోయిన 20రోజుల తర్వాత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఆయాప్రాంతాలలో సీసీ కెమెరాలో పూర్తి స్థాయిలో విచారణ చేసిన ఇలాంటి ఆచూకీ దొరకలేదని ఆరోప ణలు వెలువెత్తుతున్నాయి. వెంటనే ఫిర్యాదు చేసి ఉంటే ఇప్పటికే పోలీస్ వర్గాలలో చర్చనీయాంశంగాఉంది. టిఎస్ఎస్ అధికారులు అట్టి లారీపై ఫిర్యాదు చేసినప్పటి నుండి ఇప్పటివరకు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో ఆధారాలు లభించలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ రెండు లారీలు మాత్రమే పంపామని తెలిపింది. పోలీసులు దర్యాప్తు చేపట్టి, అలంపూర్, చౌరాస్తా, టోల్ ప్లాజాల్లో సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలించారు. కానీ ఆచూకీ లేదు.రైతులు మాత్రం బాధ్యత ప్రభుత్వనీ దేనని, బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. రైతులకు నష్టం కలిగించిన అలంపూర్ పిఎసిఎస్ అధికారులు పై జిల్లా కలెక్టర్ వెంటనే చర్య లు చేపట్టి వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని రైతులు కోరు తున్నారు. ఇంత నిర్లక్ష్యంతో మిగిలి నిర్వహిస్తున్న అధికారులు ఇంకా ఏమైనా మొక్కజొన్న విషయంలో తప్పులు చేశారు. ఎంత మంది రైతులు ఇంకా బలి కావాల్సి అర్థం కావడం లేదని వీటిపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు జిల్లా పిఎసిఎస్ అధి కారులు అలంపూర్ పిఎసిఎస్ అధికారులపై చర్యలు తీసుకోక పోవడం ఇంతవరకు సభావని రైతులు వారిని ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు సకాలంలో డబ్బులు వేస్తున్నామని చెప్పుకొస్తున్నారు కానీ సకాలంలోనే రైతులకు డబ్బులు పడుకున్న ఇలాంటి నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న అధి కారులపై ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టకపోవడం ఏమిటని ప్రభుత్వాన్ని రైతులు ప్రశ్నించడం జరుగుతుంది. వెంటనే మాకు న్యాయం చేసి మా ధాన్యంకు సంబంధించిన డబ్బులను మా అకౌంట్లో జమచేయాలని ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ ను కోరు తున్నారు. ఈ విషయమై అలంపూర్ ఎస్ఐ.రామకృష్ణను వివరణ కోరగా దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఆ టి లారీని పట్టుకుంటామన్నారు.

## ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలి

**మున్సిపల్ ఎన్నికల్లో మంత్రి డా. వాకిటి శ్రీహరి కి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి : టౌన్ అధ్యక్షులు ఏ.రవికుమార్**



మాట్లాడుతున్న టౌన్ అధ్యక్షులు ఏ.రవికుమార్

**మక్తల్ టౌన్, జనవరి 14 ప్రభాతవార్త:** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాలిటీలైన మక్తల్, ఆత్మకూర్ అమరచింతలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేసి తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక శాఖ డైరీ క్రీడా శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. మక్తల్ పట్టణంలోని మంత్రి కార్యాలయంలో నిర్వహించిన మక్తల్ మున్సిపాలిటీ సన్నాక సమావేశంలో మొత్తం16 వార్డులకు సంబంధించి ఓటర్ లిస్టును ఆయా వార్డు నాయకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రభున్త్వ ఆధ్వర్యంలో స్థానికుడైన మంత్రి డా. వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ నియోజకవర్గ పరిధిలో కేవలం రెండేళ్లలోనే రూ. 1000 కోట్ల పైగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్న సంగతిని ప్రతి ఒక్క ఓటరుకు చేరే విధంగా ప్రచారం చేయాలని స్థానిక నాయకులు, కార్య కర్తలకు సూచించారు. అదేవిధంగా గత పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా టిఆర్ఎస్ పార్టీ ఇవ్వలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభు త్వంలో నియోజకవర్గంలోనే దాదాపు 4వేల వరకు ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చిన సంగతిని అందరికీ గుర్తుచేయాలని అన్నారు. దీంతోపాటు ఏకకాలంలో రైతు రుణమాఫీ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఇతర అన్ని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వివరించి రాబోయే రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ఇప్పటినుంచి ఓటర్లను సంసిద్ధత చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున, మున్సిపాలిటీలోనూ కాంగ్రెస్ పాలకవర్గం ఉంటేనే అభివృద్ధి జోడెడ్ల మాదిరిగా సాఫీగా సాగుతుందని విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడవద్దని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మంత్రి డా. వాకిటి శ్రీహరికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ టౌన్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే అసలైన సంక్రాంతి



అండర్ డ్రైన్ పథకానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యే




సభకు హాజరైన ప్రజలు, కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తలు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ అభ్యర్థుల్ని చిత్తుగా ఓడించారని అన్నాంతు. యువ నాయకుడు,డైనమిక్ లీడర్ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటంచేస్తూ అహర్నిశలు శ్రమిస్తు న్నారని పేర్కొన్నారు. త్వరలో జరిగే మున్సిపాలిటీలు, ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పే బీఆర్ ఎస్‌ను నమ్మి మోసపోకుండా కాంగ్రెస్ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఇక్కడి ఎమ్మెల్యే జీఎంఆర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు.శంకుస్థాపనల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌విజయేంద్రబోయి,ఆర్డీఓ నవీన్,డీఎస్పీ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ కిషన్‌నాయక్,సీఐ రామకృష్ణ,మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేదల కుటుంబాలకు పెద్ద కొడుకులా..



పండగ సరుకులు అందజేస్తున్న జెకె ట్రస్టు సభ్యులు

**నవాబ్ పేట, జనవరి 14 ప్రభాతవార్త:** తన సొంత గ్రామ ప్రజలను తన కుటుంబంగా భావిస్తూ ప్రతి పండగకు ఇంటి పెద్ద కొడుకులా గ్రామస్తులకు పండగ సందర్భాలలో జెకె ట్రస్ట్ సేవలు వృద్ధులకు పింఛను, నవాబుపేట గ్రామ కుటుంబాలకు బుధవారం పండగ సరుకులు, 2863 మందికి పండగ ఖర్చుల నిమిత్తం ఒక్కరికి రూ.500 రూపా యలు సంక్రాంతి పండగకు అందించడం జరిగింది. గురు వారం కోళ్ల పంపిణీ కూడా ప్రతి కుటుంబానికి అందించడం జరుగుతుందని, ట్రస్ట్ సభ్యులు తెలిపారు.పేదల పాలిట కుటుంబ పెద్దగా సేవ చేస్తున్న జెకె ట్రస్ట్ ను ట్రస్ట్ యాజ మాన్యాన్ని నవాబుపేట గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఇక కటిక పేదవారైతే జెకె ట్రస్ట్ కుటుంబ సభ్యులను మా ఇంటి పెద్ద కొడుకులా చూసుకుంటున్నాడని వృద్ధులు, వితంతువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జెకె ట్రస్ట్ కుటుంబ సభ్యులు కార్యకర్తలు, నవాబుపేట సర్పంచ్ గీతారాణి, సుధాకర్,పుట్టి ఆంజనేయులు, తదితరులు నవాబుపేట గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడల పట్ల మక్కువ కలిగి ఉండాలి

### రాజాపూర్ సర్పంచ్ కావలి రామకృష్ణ



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న రాజాపూర్ సర్పంచ్ కావలి రామకృష్ణ

**రాజాపూర్, జనవరి14 ప్రభాతవార్త:** క్రీడాకారులు చదువు తోపాటు క్రీడల్లో రాణిస్తూ మంచి ప్రతిభ కనబరచాలని రాజా పూర్ గ్రామ సర్పంచ్ కావలి రామకృష్ణ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రాజాపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంటును సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు అన్ని క్రీడల పట్ల మక్కువ కలిగి ఉండాలని, చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ మంచి మార్గాన పయనిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, ఏఎంసి డైరెక్టర్ రమణ, వార్డ్ సభ్యులు గ్రామ యువకులు, పలువురు నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## డిస్టిక్ వీ108ఎ క్యాలెండర్ ఆవిష్కరణ



డిస్టిక్ వీ108ఎ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 14 ప్రభాతవార్త:** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవలను మరింత విస్తరించాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రట రీ సర్వీసెస్ జూలూరు రమేష్ బాబు కోరారు. మంగళవారం రాత్రి కల్వకుర్తి పట్టణంలోని వాసవి క్లబ్ భవనంలో డిస్టిక్ వి108ఎ గవర్నర్ కల్మిచర్ల రమేష్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గవర్నర్ పరిధిలోని తొమ్మిది జిల్లాలలో సేవలు పెద్ద ఎత్తున చేపట్టి ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని జూలూరు రమేష్‌బాబు కోరారు.డిస్టిక్ వీ108ఎ పరిధిలో మొట్ట మొదటిసారి క్యాలెండర్ రూపొందించడం గొప్ప విషయ మన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ సేవలకు వన్నె తెస్తామన్నారు. సేవలు చేసే ప్రతి క్లబ్‌కు ప్రశంప పత్రాలు, మొమెంటోలు బహుకరిస్తామని సేవలను పెద్ద ఎత్తున ప్రణాళిక బద్ధంగా చేపడుతామని చెప్పారు. ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కల్వ హరికృష్ణ,క్యాబినెట్ సెక్రెటరీ చంద్రశేఖర్ వలకొండ, క్యాబినెట్ ట్రెజర్ చిదిరె శ్రీనివాస్, ఆర్‌సి.మలిపెద్ది శ్రీనివాస్, డిస్టిక్ ఇంచార్జ్ కెసిజి ఎఫ్ కల్మిచర్ల గోపాల్, జాయింట్ సెక్రెటరీలు గుగ్గిళ్ళ శంకర్, జూలూరు సత్యం, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రచార కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్,కోఆర్డినేటర్ శ్రీనివాస్, జోన్ చైర్మన్లు బాదం రాఘవేందర్, పురం రాజేందర్, కల్వకుర్తి ప్రెసిడెంట్ సాయిలక్ష్మి, కార్యదర్శులు గోవిందు సంతోష్, గోవిందు మోనిక, మాజీ అధ్యక్షులు దాచేపల్లి మనోహర్, కూన సంతోష్, కల్వ ఆంజనేయులు,గుబ్బ కిషన్, నరసింహులు గుప్త, గుబ్బ ప్రభాకర్, శ్రీకాంత్, ప్రశాంత్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లకోల శ్వేతారెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్



చర్లకోల శ్వేతారెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న దృశ్యం

**జడ్చర్ల , జనవరి 14 ప్రభాతవార్త:** మాజీ మంత్రి బిఆర్ఎస్ మహ బూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి సతీమణి కీ.శే. శ్వేత రెడ్డి జ్ఞాపకార్థంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. వల్లూరు,పెద్దపల్లి, చిన్నపల్లి,బండమిదిపల్లి, దేవుని గుట్ట తండా గ్రామాల సర్పంచులు కలిసి క్రికెట్ పోటీలు నిర్వహిం చారు.కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కోడుగల్ యాదయ్య, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, నాయకులు ఇంతియాజ్ ఖాన్,కరాటే శ్రీను,సర్పంచులు విష్ణురెడ్డి,పాండు,శేఖర్, నాయకులు రవి,వీరేశ్,శ్రీను,మలేష్, హనుమంతు, పాషా పాల్గొన్నారు. అదే విదంగా ఉదండపూర్‌గ్రామంలో సర్పంచ్ శేఖర్ తన సొంత డబ్బులతో క్రికెట్ పోటీలను నిర్వహించారు.

## ప్రహరిగోడకు నిధులు మంజూరు చేయండి



**అలంపూర్ జనవరి 14, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు మున్సిపాలిటీ పరిధిలోని కోర్టు ముందు ఉన్న గంజ్‌ఎ షాహిదాన్ ఖబ్రస్థాన్ స్థలంకు ప్రహరీ గోడమంజూరు కొరకు మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్. ఎస్. ఏ.సంపత్ కుమార్ సూచన మేరకు ఖబ్రస్థాన్ స్థలం అన్యక్రాంతములకు గురికాకుండా ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి ప్రహరీ గోడ మంజూరుకై మహబూబ్‌నగర్‌లోని తన నివాసంలో ఉన్న తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్కి,టీ ఏ సి.మెంబర్‌మహమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో అలంపూరు ముస్లింకమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించినతెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబెద్దుల కొత్వాల్ మాట్లాడుతూ, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులను త్వరలో మంజూరు చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోర్యాలంపాడు సర్పంచ్ మహమ్మద్ రఫీ, హారూన్ రషీద్ మరియు మహమ్మద్ జావీద్ ఉన్నారు.

## విద్యుత్‌ఘాతంతో గేదె మృతి

**గండీడ్. జనవరి 14 ప్రభాతవార్త:** విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన గండీడ్ మండల పరిధిలో ని లింగాయపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కత్తెరి గోపాల్ కు చెందిన గేదెబుధవారం మధ్యాహ్నంమేతమేస్తూ విద్యుత్ ట్రాన్సా ర్మర్ వద్ద తీగలు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదెలనుపోషించుకుంటూ జీవనంకొనసాగిస్తున్నా నని గేదె విలువ 90 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సంఘ టన స్థలాన్ని గ్రామ సర్పంచ్ గంగుల పద్మమ్మ సందర్శించి అధికా రులకు సమాచారం ఇచ్చారు.ఎమ్మెల్యే రామ్మో హన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి తక్షణమే నష్టపరిహారము అందే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## సంస్కృతికి ప్రతిబింబాలు రంగవల్లులు

**చిన్నచింతకుంట, జనవరి 14 ప్రభాతవార్త:** హిందూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలు రంగవల్లులని మానస దశరథ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో సంతూర్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై రంగురంగుల ముగ్గులను వేశారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి పల్లవి, రెండో బహుమతి మమత, మూడవ బహుమతి పద్మ తోపాటు పది కన్సొలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్‌భూలక్ష్మి చంద్రశేఖర్, శ్రీ వెంకటే శ్వర ఏజెన్సీ అధినేత రాజేందర్, జేఎస్ఓ శ్రీనివాసులు, గ్రామస్తులు కాంతయ్య, శంకర్, విజయ్, శివకుమార్, రాఘవేందర్‌తో పాటు మహిళలు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న గ్రామ సర్పంచ్

## పుల్గర్‌జర్లలో తాగునీటికి కటకట



పుల్గర్‌జర్లలో పాడైపోయిన మిషన్ భగీరథ పైపులు

**వీపనగండ్ల జనవరి 14, ప్రభాతవార్త;** మండలంలోని పుల్గర్ జర్ల గ్రామంలో గత ఎనిమిది రోజుల నుండి త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ బత్తుల బాలరాజు తెలిపారు. బుధవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో రాగినీటికి నిర్మాణం చేసినటువంటి మిషన్ భగీరథ పైపులైను సైడ్ కాలువలు ఏర్పాటు చేస్తున్నటువంటి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పైపులు పగిలిపోయి గత ఎనిమిది రోజుల నుండి ప్రజలకు నీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఆరు నీళ్ల గ్రామంలోని ప్రజలకు సరఫరా కావడం నిలిచిపోవడం వల్ల రోజు ఐదుఆరు ట్యాంకర్ల తో నీరు సరఫరా చేయడం జరుగుతుందనిఆయన తెలిపారు. తక్షణమే కాంట్రాక్టర్ ఈ పైపు లైను మరమ్మతులు పూర్తి చేసి తాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమైపంచాయతీ అధికారులకు, మిషన్ భగీరథ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా భేటీ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ప్రజలకు తాగు నీరు ఇబ్బందికరంగా మారుతుందని ఆయన తెలిపారు. ఈ మరమ్మతులు తక్షణమే చేయాలని కోరారు.

## ఆరు గ్యారంటీల పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తుంది



ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేస్తున్న సర్పంచ్ శంకర్ నాయక్, ఉపసర్పంచ్ దేవి

**లింగాల, జనవరి 14 ప్రభాతవార్త:** ఆరు గ్యారంటీల పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తుందని సర్పంచ్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం లింగాల మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామంలో గృహజ్యోతి ప్రొసీడింగ్స్ లను విద్యుత్ సిబ్బందితో కలిసి లబ్దిదారులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు మేలు జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్దిదారులకు 200 యూనిట్ల వరకు వినియోగదారులకు లబ్ది చేకూరు తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో గృహజ్యోతి పథకం విజయవంత మైందని తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది ఖాజా, ఉప సర్పంచ్ దేవి, వెంకట్రామ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో ఆవుసలికుంట విజేత



**లింగాల జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించిన రాయవరం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో ఆవుసలికుంట టీం విజేతగా నిలిచింది. రెండవ విజేతగా రాయవరం నిలిచింది. సర్పంచులు పబ్బతి శ్రీను యాదవ్, నరేష్, ఏకలవ్య రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగోండ్ల రాజు, ఉపసర్పంచులు శివ నందు, యాదయ్య బహుమతులు అందజేశారు.

## సింధూర గణపతి ఆలయం వద్ద భోగి మంటలు



భోగి మంటలు వేసుకున్న కాలనీ వాసులు

**జడ్చర్ల, జనవరి14 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలో సంక్రాంతి సంబరాలు ఆనందోత్సవాల నడుమ నిర్వహించారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో సింధూర గణపతి దేవాలయం వద్ద సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఉదయం భోగిమంటల కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి పాల్గొని అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ సంస్కృతి సాంప్రదాయాలను పెంచేందుకు దోహదం చేస్తాయని అనితెలియజేశారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య కూడా పాల్గొని అందరితోపాటు భోగి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయంతరఫున కాలనీవాసులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలి

**దేవరకద్ర, జనవరి 14 ప్రభాతవార్త:** ఆర్థిక సాక్షరత, ఫైనాన్షియల్ లిటరసీ సంస్థ కౌకుంట్లఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌకుంట్ల శాఖ ఎఫ్ ఎల్ సి బృందం సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ క్రాంతి కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఆర్థిక సాక్షరత అంటే డబ్బు సంపాదించడం, డబ్బు ఖర్చు పెట్టడమే కాదు, ఆర్థిక కార్యకలాపాలను చక్కగా నిర్వహించడం కూడా. సరైన ఆర్థిక అవగాహన ఉన్నవారు బ్యాంకులో డబ్బును పొదుపు చేయడంతో పాటు పనికొచ్చే కార్యక్రమాలకు వృత్తి వ్యాపారాలకు రుణాలు తీసుకునిఎదుగుతారనిబ్యాంక్ మేనేజర్ క్రాంతికుమార్ అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవలను సద్వినియం చేసుకొని ఆర్థికంగా స్వలంబనసాధించాలని సూచించారు. అదేవిధంగా ఎఫ్ఎల్సి కౌన్సిలర్ తిరుపతమ్మ మాట్లాడుతూ బీమా పథకాలు పెన్షన్ పథకాలు పొదుపు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి గ్రామ ప్రజల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీ కొట్టిన లారీ.. వ్యక్తి దుర్మరణం

**కృష్ణ, జనవరి 14 ప్రభాతవార్త :** గుడేబల్లూరు జాతీయ రహదారి 167 పై శక్తి నగర్ వెళ్తున్న వెళుతున్న బైకును వెనక నుండి లారీ ఢీ కొట్టిన ఘటన బుధవారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో గుడేబల్లూరులో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో నేతాజీ (36) అనే వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఆకాష్ అనే యువకుడు గాయాలతో తృతిలో తప్పించుకున్నాడు. మరణించిన వ్యక్తిది హైదరాబాద్ కాగా సంక్రాంతి పండుగ సందర్భంగా అత్తమామ గ్రామానికి వచ్చిన మరుసటిరోజు ఈ విషాదం చోటుచేసుకుంది. మృతుని పోస్టుమార్టం మక్తల్‌లో జరగగా అనంతరం కుటుంబీకులు మృతదేహాన్ని తమ సొంత గ్రామానికి తీసుకెళ్లారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఎస్సై నవీద్ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- ఇందిరమ్మ ఇల్లు లాంటి అద్భుత పథకం దేశంలో ఎక్కడా లేదు
- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే నిజమైన పండగ
- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట పట్టణాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రులు





అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తున్న మంత్రులు, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే, కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం, పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్దే ప్రజా ప్రభుత్వం ధ్యేయం అని రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తన సహచర మంత్రివర్యులు రాష్ట్ర పశు సవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటన చేశారు. కొత్తకోట, పెబ్బేరు, వనపర్తి పట్టణాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. అదేవిధంగా పలు పూర్తి అయిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరితోపాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జీ చిన్నారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వనపర్తి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో రూ.72 కోట్ల వ్యయమ్తో నిర్మించిన నూతన బాలుర, బాలికల వసతి గృహాలు, కిచెన్, డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. రూ.5 కోట్లతో నిర్మించనున్న జేఎన్టీ యూ క్లాస్ రూమ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు. రూ. 1.50 కోట్లతో వనపర్తి పట్టణం మరికుంటలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో డార్మెటరీ, డైనింగ్ హాల్ నిర్మాణం పనులకు, రూ.1.50 కోట్లతో అదే పాఠ శాలలో



రోడ్ షోలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

స్టాఫ్ క్వార్టర్స్ కు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, పెద్దమందడి గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో రూ.3 కోట్లతో నిర్మించనున్న స్టాఫ్ క్వార్టర్స్, డైనింగ్ హాల్‌కు శంకుస్థాపన చేశారు. రూ.2 కోట్లతో ఘన్ పూర్ లోని గిరిజన సంక్షేమ పాఠశాలలో డార్మెటరీ, డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వనపర్తి బస్టాండ్‌లో విస్తరణ పనుల కోసం రూ.2.50కోట్లతో నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. వనపర్తి మున్సిపాలిటీలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, సహా పలు అభివృద్ధి పనుల కోసంరూ.24 కోట్లతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల భవనంలో రూ.13 కోట్లతో విస్తరణ పనులతోపాటు హాస్టల్ భవనాలనిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కొత్తకోట పట్టణంలో రూ.15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలకు, పెబ్బేరు పట్టణంలోరూ.15కోట్లతో వివిధవార్డుల్లో సిసిరోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, జంక్షన్ల అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమంతో పాటు పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్దే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలో పట్టణాలు గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇంటి తరహా పథకం దేశంలో మరెక్కడ లేదు అన్నారు. రాష్ట్రంలో పార్టీలకి అతీతంగా పథకాల అమలు చేసి అందరికి సమ న్యాయ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేసి 3.70 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేదలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు వైద్య సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. తనకు నల్గొండ జిల్లా అంటే ఎంత ప్రేమ ఉందో పాలమూరుపై కూడా అంతే ప్రేమ ఉందని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో సమ్మక్క సరళమ్మ జాతరను కూడా కని విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తో అదునాతన సౌకర్యాలతో పేద పిల్లలు చదువునే విధంగా నిర్మిస్తున్నామన్నారు. వెనకబడిన జిల్లాలఅభివృద్ధి తమ ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. గతంలో పాలమూరు రంగారెడ్డి ని నిరక్ష్యం చేసారని విమర్శించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ పండగ అంటే పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందితేనే నిజమైన పండగ అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు కనీసం మద్దతూ ధరతో పాటు, బోనస్ కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. ప్రజా ప్రభుత్వంలో రేషన్ కార్డులు అందించి, పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరు గుతుందని చెప్పారు. రూ. 110 కోట్లతో కురుమూర్తి జాతర రోడ్డు వేసేందుకు శాంక్షన్ ఇచ్చినందుకు మంత్రి కోమటిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నోటిఫికేషన్‌లు ఇచ్చి68వేల ఉద్యోగాలు ఇచమన్నారు. అదే విధంగా గృహజ్యోతిపథకంతో పేదల గడపల్లో వెలుగులు నింపామన్నారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి తో పాటు అన్ని పట్టణాలు గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తిని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని చెప్పారు. వనపర్తి నియోజకవర్గం నుంచి కీలక నాయకులు ప్రాతినిత్యంవహిస్తున్నారని అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేస్తామన్నారు. రెండు యేండ్లలో వనపర్తిలో రూ. 3వేల కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్ర మాలకు శంకుస్థాపన లు చేసినట్లు చెప్పారు. వనపర్తి అభివృద్ధికి సీఎం అడిగిన వెంటనే నిధులు ఇస్తున్నారన్నారు. పెబ్బేరులో రూ.47 కోట్లతో ఫిష్ ప్రాసెసింగ్ సెంటర్ మంజూరు చేసిన మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి ధన్యవాదములు తెలిపారు. అదేవిదంగా వనపర్తి లో రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స తోపాటు, రూ.298 కోట్ల ఆర్అండ్‌బీ రోడ్లు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. వనపర్తి బైపాస్ రింగ్ రోడ్ కోసం సహకారం ఇవ్వాలి అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్ర హ్మణ్యం, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సంతోష్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# ఏడో జోన్‌కు 163 మంది ల్యాబ్ టెక్నీషియన్లు


### ఉమ్మడి పాలమూరులో తీరనున్న టెక్నీషియన్ల కొరత

**మహబూబ్నగర్ , జనవరి 14, ప్రభాతవార్త:** ప్రభుత్వ దవాఖానాల్లో ల్యాబ్ టెక్నీషియన్ల కొరత తీరని ఉన్నది. రాష్ట్రవ్యాప్తంగా ల్యాబ్ టెక్నీషియన్ల కు మంగళవారం హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 1,284 మంది టెక్నీషియన్లకు నియామక పత్రాలు అందజేయగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఏడవ జోన్ కు సంబంధించి 163 మంది టెక్నీషియన్లు నియామక పత్రాలు పొందారు. నియామక పత్రాలు అందుకున్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన పలువురు టెక్నీషియన్లు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



నియామక పత్రాలు అందుకున్న ల్యాబ్ టెక్నీషియన్లు

### 17 ఏళ్ల నిరీక్షణ ఫలించింది



నేను గత 17 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ దావాఖానాల్లో కాంట్రాక్టు పద్ధతిన ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేశాను. చాలీచాలని అరకొర జీతాలతో కాలం వెల్లదీసిన తమ సేవలను ప్రభుత్వం ఎట్టకేలకు గుర్తించినందుకు సంతోషంగా ఉంది. నాలాగే వందలాదిమంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో ప్రభుత్వ దావకానాల్లో పనిచేసి నేడు ఉమ్మడి జిల్లాలో 163 మంది ఉద్యోగాలు సాధించడం చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు.

**– పి రవి, ల్యాబ్ టెక్నీషియన్**

## చెరువులో చేపల వల తీయడానికి వెళ్ళి వ్యక్తి మృతి

**లింగాల, జనవరి 14 ప్రభాతవార్త:** చెరువులో చేపల వల తీయడానికి వెళ్ళి ఓవ్యక్తి మృతి చెందిన సంఘటన లింగాల మండల పరిధిలోని అంబట్ పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెద్దకొత్తపల్లి మండలం చెన్నపు రావుపల్లికి చెందిన పిట్టల చిన్న రంగన్న (70) గత ఏడు నెలలుగా అంబట్ పల్లి గ్రామ సమీపంలోని రంగసముద్రం దగ్గర చేపల కాపలాగా పని చేస్తున్నట్లు తెలిపారు. చెరువులో చేపల వల తీయడానికి వెళ్ళగా ప్రమాదవశాత్తు ఆ వల కాలుకు చుట్టుకొని నీటిలో మునిగి చెందినట్లు తెలిపారు. ఈసంఘటనపై మృతుని కుమారుడు పిట్టల ఆంజనేయులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు.

## స్నేహితుల ఆర్థిక సహాయం

**చిన్నంబావి, జనవరి 14 ప్రభాతవార్త:** మండలం పరిధిలోని చిన్న మారు కు గ్రామానికి చెందిన తిరుమలవాస రెడ్డి ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి బుధవారం వనపర్తి పట్టణంలో కలిసి చదువుకున్న చిన్న నాటి స్నేహితులు, వనపర్తి, హైదరాబాద్ విదేశాలలో ఉన్న స్నేహితులు వారి పిల్లల చదువుల కొరకు రూ. 1 లక్ష 65 ఐదు వేల రూపాయలు అతని కుటుంబ సభ్యులకు అందచేశారు. వారి పిల్లలకు పై చదువుల కొరకు తమ వంతు సహాయ, సహకారంఎల్లపుడు ఉంటాయని వారు చెప్పారు. ఆర్థిక సహాయం అందచేసిన వారిలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జయపాల్ రెడ్డి, గట్టు వెంకన్న, పెద్ద మందడి మండలం టీఆర్ఎస్ నాయకుడు విట్టా శశి వర్ధన్ రెడ్డి, డిసిసిబి మేనేజర్ సత్య ప్రకాష్ రెడ్డి, వెంకట్ రమణ, సతీష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కొండా రాము, మేఘా శ్యామ్ రెడ్డిలు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న మిత్రులు

# తెగిన మాంజా దారం.. గాలిపటంతో తప్పిన ప్రమాదం

### నవాబుపేటలో యథేచ్ఛగా మాంజా దారం విక్రయాలు

**నవాబుపేట, జనవరి 14 ప్రభాతవార్త:** పండగ వేళ మాంజా దారంతో తెగిన గాలిపటాన్ని గమనించిన యువకుడు దారిన వెళ్లే వాహనాలను ఆపి అప్రమత్తతతో పెద్ద ప్రమాదాన్ని నివారించగలిగారు. మండల కేంద్రంలోని కొండాపూర్ చౌరస్తా లో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు పది నిమిషాల పాటు శ్రమించి చైనా మాంజదారాన్ని గాలిపటాన్ని తొలగించారు. అధికార యంత్రాంగం చైనా మాంజ దారాలపై నిషేధం ఉన్నప్పటికీ పోలీస్ అధికారులు హెచ్చరి కలు జారీ చేసినా నవాబుపేట మండల కేంద్రంలో వీటి విక్రయాలు దర్జాగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలోని జనరల్ షాపులలో గాలిపటాలు అమ్ము తూనే ఉన్నారు. చైనా మాంజా దారాల నుండి ప్రమాదాలు జరుగుతాయని చెప్పడం తప్ప ఆచరణలో అధికారులు ఆమడ దూరంలో ఉన్నట్లు కనిపిస్తుంది. కొద్ది రోజులు హల్చల్ చేసిన అధికారులు అది కాస్తా సద్దుమణగగానే ఆ విషయాన్ని గాలికి వదిలేస్తారు. దీనితో యధేచ్ఛగా మాంజాల విక్రయాలు జరుగు తున్నాయి. ఒకరి సరదా మరొకరి ప్రాణాల మీదకు వస్తుంది. ఈ మధ్య మాంజా గాలిపటం దారాల వల్ల గొంతులు తెగిన ఘటనలు సోషల్ మీడియా లో వస్తున్నా చైనా మాంజా దారాల విక్రయాలు నవాబుపేట లో మాత్రం యదేచ్ఛగా డిస్ప్లే చేస్తూ విక్రయాలు జరుపుతున్నారు. అధికారులు గమనించి చైనా మాంజా దారాల విక్రయాలు అరికట్టేలాచూడాలని పండగ వేళ అపాయాలు జరగక ముందే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



తెగిన గాలిపటాన్ని జాగ్రత్తగా తీస్తున్న దృశ్యం (ఫైల్)



చైనా మాంజా దారాలు విక్రయిస్తున్న దృశ్యం

# భోగభాగ్యం.. సంక్రాంతి వైభోగం

**నర్వ జనవరి 14 ప్రభాతవార్త:** తెలుగువారు పెద్ద పండుగ అని ముద్దుగా పిలుచుకునే పండుగ సంక్రాంతి. ఈ పండుగ రోజుల్లో తెలుగు లోగిళ్ళు కొత్త అల్లుళ్ళ తోను..బంధు మిత్రులతోను కలకలలాడు తుంటాయి. సంక్రాంతి పండుగ విశిష్టత ఏమిటంటే ఈ రోజున సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. మకర సంక్రమణం జరిగింది కనుక దీ నిని మనం మకర సంక్రాంతి అని పిలుచుకుంటాం. సంక్రాంతి పండుగ తరుచుగా జనవరి 14 లేదా15వ తేది ల్లో వస్తుంది. సంక్రాంతికి ముందు రోజు వచ్చే పండు గభోగి సంక్రాంతి తరువాత వచ్చే పండుగ కనుమ ఈ పండుగను హిందువులు వివిధ రాష్ట్రాల్లో పేర్లు వేరైనా చాలాపవిత్రంగా జరుపుకుంటారు. దీ నిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగఅని తమిళ నాడులో పొంగల్ , పంజాబ్ లో లోహిరి రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రా ల్లో ఉత్తరయన్ అని పిలుస్తారు. ఈ పండుగని కేవలం మన దేశంలోనే కాక మన పొరుగు దేశాలైనటువంటి భర్మ, నేపాల్, థాయిలాండ్ దేశాల్లో కూడా జరుపుకుంటారు. ఈ పండుగ యొక్క ప్రత్యేకత ఏమిటంటే నెల రోజుల ముందునుండే పండగ హడావిడి మొదలవుతుంది. ప్రతి ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు ,గొబ్బెమ్మలతో స్వాగతం పలుకుతాయి .వేకువ జామున హరినామ సంకీర్తనలతో హరిదాసు నెలంతా వస్తూ ప్రజలను భక్తి మార్గంలోకి మల్లిస్తాడు. గంగిరెద్దులు ,కోడి పందాలు ,ఎడ్ల పందాల మాట సరేసరి. ఒక్కమాటలో చెప్పాలంటేమన తెలుగు సంప్రదాయం మొత్తం ఈ పండుగలోప్రతిబింబిస్తుంది. ఇంటిల్లపాది మిగతా రోజులు ఎక్కడున్నా సరే ఈ పండుగ సమయానికి ఇళ్ళల్లో వాలిపోతారు .పిండి వంటల తయారికి పండుగకు పది రోజుల ముందు నుంచే హడావిడి మొదలవుతుంది. అరిసెలు, పాకుండలు, సకినాలు, మిఠాయిలుఈ పండుగకు ప్రత్యేకమైన వంటకాలు. ఈ సమయంలోనే పంట మొత్తం రైతులకు చేతికస్తుంది. ది నితో ఎ పడుగకైన ఖర్చుకు వెనుకాడుతరేమో కాని ఈ పండుగకు మాత్రం సందేహించారు. ఇంట్లోవున్నా ప్రతిఒక్కరు కొత్త బట్టలు కొనుక్కుంటారు. అలాగే సంక్రాంతికి గాలిపటాలు ఎగురవేస్తాం ..అందుకే దీనినిగాలిపటాల పండుగ అని కూడా అంటారు. సంక్రాంతి రోజున వేకువ జామున నిద్రలేసి తలంటు స్థానం చేసి తెలుగింటి ఆడపడుచులు వాకిట్లో సింగారంతో ముగ్గులు పెడుతుంటే..పెద్దవారు ఇంటికి తోరణాలను అలంకరిస్తారు. సేమ్య పాయసం, గారెలు, బూరెలు మొదలైన పిండి వంటలు ఆరగించి పనివారికి, రజకులకు ఇంకాఇంటి పక్కవారికి తాము వండుకున్న పిండివంటల రుచి చూపిస్తారు. కొత్త అల్లుళ్ళకు ఈ పండుగ మరీ ప్రత్యేకం .ఎక్కడున్నా సరే భార్యతో అత్తారింటికి వెళ్ళడం ఆనవాయితీ. పితృ దేవతలకు ఈ రోజున పితృ తరపనాలు సమర్పిస్తారు. ఈ పండుగ ఒకెత్తు అయితే ముందు వెనక వచ్చే పండుగలు మరో ఎత్తు అవే భోగి ,కనుమ. ముందుగా భోగి పండుగ ప్రత్యేకత తెలుసుకుందాం. సంక్రాంతికి ముందు



( ఫైల్ )

రోజు వచ్చేపండు గభోగి .ఈ రోజున అందరూ కుడా వేకువజామున నిద్ర లేచి ఇంట్లో వున్నా పాత సామాను, ఆవు పేడతో చేసిన పిడకలు మొదలైన వాటితో మంటలు వేస్తారు. వీటినే భోగి మనతలు అంటారు. ఆ తరువాత సాయంత్రం సమయంలో బొమ్మలను చక్కగా అలంకరించి బొమ్మల కొలవుఏర్పాటు చేస్తాం. చంటిపిల్లలున్న వారురేగి పండ్లు పోసి.. ముత్తైదువులందరికి వాటిని పంచుతారు. వీ టినే భోగి పండ్లు అంటాం.

**భోగి:** ఈ రోజు ప్రజలు వేకువఝామునే నిద్దుర చాలించి తమ తమ ఇళ్ళల్లోని పాత కలప వస్తువులని మరియు తోటి వారి ఇళ్ళల్లోని నిరుపయోగంగా ఉన్న కలపని సంగ్రహించి వీధి కూడలిలో భోగి మంటను జ్వలింప చేసి పిల్లలతో పిడకల దండలు వేయించి శీతాకాలానికి స్వస్తి పలుకుతారు. అంతేకాకుండా మహిళలు ఇంటి వాకిళ్ళను శుభ్రం చేసి రథం ముగ్గులను వారి పిండితో వేసి, చిన్న చిన్న పేడ ముద్దలను గొబ్బెమ్మలుగా చేసి ముగ్గులపై ఉంచి, పూలతో అలంకరించి “లక్ష్మీ దేవి“ ని స్వాగతిస్తారు. సాయంకాలం పూట పసి పిల్లల శిరస్సులపై “బోగిపళ్ళు“ కుమ్మరించి వారికి ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తారు.

**సంక్రాంతి:** భోగి పండగ మరుసటి దినమే ఈ “సంక్రాంతి“ పండగ! ఈరోజు ముఖ్యముగా అందరూ నూతన వస్త్రాలను ధరిస్తారు. అలానే కొత్త కుండలో తాజా పళ్ళు, కొత్తబియ్యం, కొత్త బెల్లం, తాజా కూరగాయలతో పాయసం లేదా పొంగల్ తయారు చేసి సూర్య భగవానునికి నైవేద్యం సమర్పిస్తారు. పిదప పితృ దేవతలకి పొత్తర్లు సమర్పించి, నూతన వస్త్రాన్ని చూపించి ప్రార్థనలు చేస్తారు. అలాగే ఈ రోజు గుమ్మడిపండు, పెసలతో వంటకాలు చేస్తారు. పేదలకు, యాచకులకు శక్తి కొలది దానధర్మాలు చేస్తారు.

**కనుమ:** కనుమ పండుగ సంక్రాంతి తరువాతి రోజు వస్తుంది. ఈ రోజు పశువులకు పూజ చేస్తారు. గంగిరెద్దు మేలంవారు గంగిరెద్దులను చక్కగా అలంకరించి ప్రతి ఇంటికి వెళ్లి అయ్యవారికి దండం పెట్టు..అమ్మ వారికీ దండం పెట్టు అంటూ..సన్నాయి వాయిద్యం వా యి స్తూ..గంగిరేద్దులచే లయబద్ధంగా నృత్యం చేపిస్తూ ఆ ఇంటివారు ఇచ్చే కానుకలను స్వీకరిస్తారు. కనుమ పండుగ రోజు తరువాత వచ్చేది ముక్కనుమ మాంసాహారం ,మినుప గారెలు వండుకుంటారు. ముక్యంగా ఈ ముచ్చటైన మూడు రోజుల పండుగకు తెలుగు లోగిళ్ళు కలకలలాడుతాయి.

**మకర సంక్రాంతి క్రీడలు:** ఇంటి పైకప్పున పిల్లల గాలిపటాలతో కేరింతలు కొడతారు. వివిధ రాష్ట్రాల్లో పతంగులు లేదా గాలిపటాలు పందేలు జరగటం పరిపాటి. హరిదాసు పాటలు, గంగిరెద్దు ఆటలతో ఊరు ఊరంతా హడావిడిగా చేసుకొనే పండగే “మకర సంక్రాంతి“!..

**మకర సంక్రాతి శుభాకాంక్షలు:** ఈ రోజు ముఖ్యంగా యువతీ యువకులే కాకుండా అందరూ ఒకరికొకరు సంక్రాతి శుభాకాంక్షలు వివిధ రూపాల్లో తెలియపరచుకోవటం ఆచారంగా పాతుకుపోయింది. నేటి ఆధునిక యుగంలో ఫేసుబుక్, వాట్సాప్, ట్విట్టర్ వాటి సామజిక మాధ్యమాల్లో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్న విషయం మీకు తెలిసినదే!